

# అల్లరి

ALLARI

## చెప్పుకోండి

- నల్ల బండ కింద నలుగురు దొంగలు?

  – బర్రె పొదుగులు

- కంటితో చూడలేం కానీ.. ముక్కుతో చూడగలం?

  – వాసన

- ప్రాణం లేనిచిన్న పాప అరిచి అరిచి పిలుస్తుంది. ఎత్తు కుంటే చెవిలో గుసగుసలు చెబుతుంది?

  – ఫోన్



## పెద్దల మాట



గొప్పగొప్ప మేధావులను చూడాలంటే.. ఒకసారి తర గతి గదిలోని చివరి వరసలో వెతికి చూడు.

- **ఏపీజే అబ్దుల్ కలాం.**

## పద్యం - భావం

పెట్టిపోయలేని వట్టి నరుడు భూమి
బుట్టనేమి వాడు గిట్టనేమి
పుట్టలోనచెదలు పుట్టవా గిట్టవా
విశ్వదాభిరామ! వినుర వేమ!

**తాత్పర్యం:** ఏమాత్రం దానధ ర్మాలు చేయలేని మనిషి.. పుట్టినా, గిట్టినా ఎలాంటి ప్రయోజనం లేదు. ఎలాగంటే.. చెద పురుగులు కూడా పుడుతున్నాయి, చస్తున్నాయి కదా! దానధర్మాలు చేయని మనిషి జీవితం కూడా అంతే!

## టంగ్ ట్విస్టర్స్



Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.

## రంగులేయండి

చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.





B N L O L A O

## అమర్చండి

బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.

## అదులు బదులు

## బెంగాలీ కథ

**ఇది గూడ బెంగాల్ కథనేనుల్లా!** ఎప్పటి తీర్గనే ఆ అయితారం గూడ బెరుల్‌ల సంత జరిగింది. తీరొక్క సామాన్లు అమ్ముడుకు అచ్చినయి. అటీ టని అందరి సామాన్లు అమ్ముడు వోయినయి. ఒకాయినె తాన బెల్లం గుల్ల అట్లనే మిగిలితే.. ఇంకోని తాన బట్టల ముల్లె అట్లనే ఉన్నది. ఇద్దరు ఒగలకొగలు ఎదురైండ్రు. నసీబుల గంతే రాసుందనుకొని ఇంటికివోతె.. ఇజ్జతు లెక్క అని ఒకళ్ల సామానును ఇంకోళ్లు అదులుబదులు జేసుకు న్నరు. ఇద్దరు ఇంటికి వోయి ఖుషీఖు షీగా సామాన్లు జూసుకుంట మురు వవట్టిండ్రు. బెల్లం గంపోడు కొంచెం కొంచెం బెల్లం తీయంగనే.. కింద మొత్తం ఉశికె గనిపిచ్చింది. ఇగ ఇంకోడు బట్టల ముల్లెను కింద కుమ్మ రియ్యంగనే.. మీద బట్టలు మిలమిల మెరిశినయి గనీ.. లోపలన్నీ బట్ట పేల్కలే ఉన్నయి. ఎవలదాళ్లు సోంచా యించుకున్నరు. అటెన్క అయితారం.. సంతల ఒగలకొగలు గలుసుకొని.. ఆళ్ల ఆళ్ల తెలివికి మస్తుగ మురిశిండ్రు. ఇద్దరం గలుత్తె.. దునియా మొత్తం దుకా ణందారీ జేయచ్చని చెట్టపట్టాలు ఏసు కొని పోయిండ్రు.



... ✍ పత్తిపాక మోహన్



## మీకు తెలుసా?

**కొవిడ్,** జలుబు, చికున్ గున్యా లాంటి కొన్ని వ్యాధులు ఒకరినుంచి మరొకరికి వ్యాపి స్తాయి. అయితే, ఈ అంటువ్యాధులు మను షుల నుంచి కుక్కలు, పిల్లలు లాంటి ఇతర జీవులకు వ్యాపించలేవు. కానీ, గొరిల్లాలకు సంక్రమిస్తాయి. మనుషుల నుంచి అంటువ్యా ధులు సోకే ఏకైక ప్రాణి.. గొరిల్లానే!